ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షల వెల్లువ

అందోల్, మార్చి 13 : తెలంగాణజాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పుట్టిన రోజు వేడుకలను గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి హైదరాబాద్‌లోని కవిత నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జోగిపేటలో బీఆ ర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ నాగభూషణం, నాయకులు వెంకటేశం, శం కర్, శ్రీధర్‌రెడ్డి, పరిపూర్ణ, నాగరాజు, దిలీప్‌జైన్, శంకర్‌రావు, బలరామ్, రఫీక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

కవితకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మఠం భిక్షపతి



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

జిన్నారంలో..

జిన్నారం, మార్చి 13 : ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజును పురస్కరించు కొని హైదరాబాద్‌లో గురువారం బీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుత్బుల్లా పూర్ ఎమ్మె ల్సీ శంబీపూర్ రాజు శుభా కాంక్షలు తెలిపారు.

గంజాయి సాగు నిందితుడికి ఏడేండ్లు జైలు

సదాశివపేట, మార్చి 13 : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తంగెడపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి వీరన్న (42) గంజాయి సాగు చేసిన కేసులో గురువారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ సెషన్ జడ్జి జయం తి ఏడేండ్ల కారాగార శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరిం చారు. 2020లో తంగెడపల్లిలో పంట పొలంలో 21 గంజాయి మొక్కలను సాగు చేశాడు. ఈ సమాచారం అందుకున్న సంగా రెడ్డి స్టేషన్ సీఐ మధుబాబు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. విచారణ అనంతరం న్యాయమూర్తి తుదితీర్పును వె లువరించారు. డిప్యూటీ కమిషనర్లు హరికి షన్, కేపీబీ శాస్త్రీని అభినందించారు.

ధర్మ పరిరక్షణ కోసమే పాదయాత్ర

జహీరాబాద్/రాయికోడ్,మార్చి 13 : విశ్వమానవ ధర్మ పరిరక్షణ కోసమే దత్తగిరి మహారాజ్ పాదయాత్ర-పల్లకీ సేవను (రథ యాత్ర) నిర్వహిస్తున్నట్లు ఝరాసంగం మం డలం బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ మహంత్ సిద్ధే శ్వరానందగిరి మహారాజ్ అన్నారు. దత్తగిరి మహారాజ్ 46వ వార్షిక ఆమరతిథిని పురస్క రించుకుని గురువారం న్యాల్‌కల్ మండలం లోని మిర్జాపూర్(ఎన్) గ్రామానికి చేరుకున్న దత్తగిరి మహారాజ్ పాదయాత్ర -పల్లకీసేవకు భక్తులు భాజాభజంత్రీలు, భజన కీర్తనల మధ్య స్వాగతం పలికారు. ఆయా గ్రామాల కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పా ల్గొన్నారు.

పల్లకీ సేవలో స్వాములు, భక్తులు

మతసామరస్యం వెల్లి విరియాలి

జహీరాబాద్, మార్చి 13 : మతసామర స్యంతో పండుగలను జరుపుకోవాలని జహీ రాబాద్ డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని డీఎ స్పీ కార్యాలయంలో శాంతి భద్రతల దృష్ట్యా వివిధ మతాల చెందిన మత పెద్దలతో పీస్ కమిటీ (శాంతి సమావేశం) మీటింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వివిధ మతాలకు చెందిన హోలీ, ఉగాది, రంజాన్ పండుగలు ఏక కాలంలో వస్తున్నాయని, ఒకరి మత సాంప్రదాయా లకు మరొకరు గౌరవించినప్పుడే మత సామ రస్యం నెలకొంటుందన్నారు. ఎలాంటి గొడ లకు తావులేకుండా కులమతాలకు అతీ తంగా శాంతియుత వాతావరణం లో పండు గలను జరుపుకోవాలని సూచించారు. జహీ రాబాద్ డివిజన్ పరిధిలో ప్రజలకు శ్రేయస్సు కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తుం దని, పోలీసు శాఖకు మీ వంతు సహకారం అందించి సహకరించాలన్నారు. న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో కూడా శాంతి సమావేశాన్ని నిర్వహించారు. జహీరాబాద్ పట్టణ, రూరల్ సీఐలు శివ లింగం, జక్కుల హనుమంత్, ఎస్సై లు కాశీ నాథ్, సతీశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

పటాన్‌చెరు, మార్చి 13: పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని పటాన్ చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. గురు వారం పటాన్‌చెరు పట్టణ పోలీస్‌స్టేషన్ పరి ధిలోని పీస్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. హోలీ పండుగను పురస్కరించుకుని సబ్ డివిజన్ ప్రజలకు పోలీస్‌శాఖ తరపున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీఐలు వినాయక్‌రెడ్డి, నరేశ్, రవీందర్‌రెడ్డి, ఎస్సైలు లక్ష్మారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నాగలక్ష్మి, సుబాష్, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్, మార్చి 13: హోలీ వేడు కలను శాంతియుతంగా జరుపుకోవాలని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి సూచిం చారు. గురువారం నారాయణఖేడ్ పోలీస్‌స్టే షన్‌లో నిర్వహించిన శాంతిసంఘ సమావే శంలో ఆయన మాట్లాడారు. సీఐ శ్రీనివా స్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం, ఆయా సంఘాలు ప్ర తినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

సంగారెడ్డి, మార్చి 13 : అంగన్‌వాడీలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తు న్నదని సీఐటీయూ నాయకులు యాదగిరి ఆరోపించారు. గురువారం అంగన్‌వాడీ సం ఘం ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు కలిసి ఐసీడీఎస్ పీడీ లలిత కుమారికి వినతి పత్రాన్ని అందజేశారు. 17,18తేదీల్లో కలెక్ట రేట్ ఎదుట 48 గంటల ధర్నా, వంటవార్పు ను నిర్వహిస్తామని యాదగిరి వెల్లడించారు. నాయకులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మం గ, శశికళ, ఏసుమని తదితరులు ఉన్నారు.

ఐసీడీఎస్ పీడీ లలిత కుమారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అందుబాటులోకి ఆర్వో ప్లాంట్

జిన్నారం, మార్చి 13 : స్వచ్ఛమైన మిన రల్ వాటర్ అందించాలనే ఉద్దేశంతో హెటిరో పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ అందుబాటులోకి రావడంతో జిన్నా రం మండల కేంద్ర ప్రజలకు తాగునీటి సమ స్య తీరింది. మండల ప్రజలకు ఆర్వో ప్లాంట్ ద్వారా ప్రతిరోజు 2000 లీటర్లతో తాగునీ టిని అందిస్తున్న హెటిరో పరిశ్రమ యజమా న్యానికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఆర్వో ప్లాంట్ నిర్వాహకులు యాద య్య, స్థానికులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ వద్ద తాగునీటిని పట్టుకుంటున్న స్థానికులు

సింగూరు నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలి

పుల్కల్, మార్చి13 : సింగూరు ప్రాజెక్టు నీళ్లను వ్య వసాయానికి వదిలి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయి లు కోరారు. గురువారం పుల్కల్ మండలం ముదిమా నిక్యం, ఇటిక్యాల గ్రామశివా రుల్లో ఎండిపోయిన వరిపం టలు పరిశీలించారు. వెంటనే సింగూరు ఎడమ కాలువ నీ టిని వదిలి రైతులను ఆదుకోవాలని డిమాం డ్ చేశారు. పంటనష్టపోయిన రైతుల వివ రాలు సేకరించి ఎకరాకు రూ.50వేల చొప్పు న ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎం డివిజన్ ఇంచార్జి విద్యాసాగర్, ఏరియా కమిటీ సభ్యులు నాగభూషణంతో పాటు రైతులు పాల్గొన్నారు.



ఎండిపోతున్న పంటను పరిశీలిస్తున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయిలు

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

కొండాపూర్,మార్చి 13 : విద్యార్థులు పాఠ శాల దశలోనే ఓ లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆదిశగా ప్రయత్నించాలని సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యార్థులను సూచించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యా ర్థులు ఓ లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని సూ చించారు. సాంఘిక సంక్షేమ బాలుర వస తి గృహం, కేజీబీవీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులో ము చ్చ టించారు. చదువులో వెనుకబడిన విద్యార్థు లపై సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. పదో తరగతి విద్యార్థు లకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, క్ర మం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. అప్పుడే విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కలుగుతుందన్నారు.

జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 13 : జిల్లా ప్రజలకు గురువారం కలెక్టర్ వల్లూరు క్రాంతి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హో లీ పండగ అందరి జీవితాల్లో సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. రసాయనిక రంగులకు బదులుగా సహజమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.

కస్తూర్బా గాంధీ హస్టల్లో బాలికలతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

బొమ్మారెడ్డిగూడెం గిరిజన పాఠశాల తనిఖీ

చౌటకూర్, మార్చి 13 : మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశా లను ఎంపీడీవో శంకర్ గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ప్రతి రోజు మెనూ ప్రకా రం నాణ్యమైన సుచి, శుభ్రమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. వంట గది, మరుగుదొడ్లు, మూత్రశాలలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వార్డెన్ శో భకు సూచించారు. అనంతరం పిల్లలతో కలి సి సహపంక్తి భోజనాలు చేశారు. పంచాయ తీ కార్యదర్శి నవీన్ కుమార్, సీఆర్‌పీ ఆంజ నేయులు తదితరులు ఉన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న ఎంపీడీవో శంకర్

ఆస్తిపన్ను బకాయిలపై 90 శాతం రాయితీని కల్పించాలి

జహీరాబాద్, మార్చి 13 : గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాల సంస్థలో ఆస్తిపన్ను బకాయి లపై 90 శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఓటీఎస్ ఉత్తర్వులను మున్సిపాలిటీ పరి ధిలో ప్రజలకు కూడా వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జహీరాబాద్‌ఏ పట్టణ బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి, ఆర్డీవో రాంరె డ్డిలకు బహీరాబాద్ పట్టణ బీఆర్ఎస్ నాయ కులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ మాట్లాడుతూ గ్రేటర్ హైద రాబాద్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తిపన్ను బకాయిలపై 90 శాతం రాయితీని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిం దన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో ఒక విధంగా, మున్సిపాలి టీలో మరో విధంగా ఆస్తిపన్నుల రాయితీ కల్పించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నా యకులు యాకుబ్, బండిమోహన్, అబ్దుల్లా, ప్రభు యాదవ్, శివప్ప, ఆశం, రాకే శ్, సాజీ ద్, అలీ, నరేశ్‌రెడ్డి, సికేందర్ పాల్గొన్నారు.



జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్, ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హాస్టల్ ఆవరణ చెత్తమయం

■ విద్యార్థులకు ఇబ్బందులు ■ పట్టించుకోని అధికారులు

కోహీర్, మార్చి 13 : కోహీర్ పట్టణం లోని ఎస్సీ బాలుర హాస్టల్ ఆవరణ చెత్తమ యంగా తయారయ్యింది. నలభై యేండ్ల కింద నిర్మించిన హాస్టల్ భవనం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో ఆవరణ అంతా చెత్త, మురుగునీటితో నిండుకుపోయింది. హాస్టల్ సమీపంలోని ఇండ్లలో వినియోగించిన నీరం తా నేరుగా ఆవరణలోకి వస్తున్నది. ప్రహరీ ఉంటే మాత్రం ఇలాంటి సంఘటన ఉత్ప న్నం అయ్యేది కాదు. హాస్టల్ ముఖద్వారం వద్దనే చెత్త, మురుగునీటితో నిండుకొని ఉం టే ఆవరణ మొత్తం ఎలా ఉంటుందో ఒక్క సారి ఊహించుకోవచ్చు. సంబంధిత అధికా రులు తనిఖీలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తు లను గుర్తించేవారు. కానీ హాస్టల్ నిర్వహణ గురించి పట్టించుకోకపోవడంతో విద్యార్థుల ఆరోగ్యం గురించి ఎవరూ పట్టించువడం లే దు. దోమలు, ఈగలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతరులు ఎవరైనా అందులోకి కాలు పెట్టా లంటే ముందుగా తప్పనిసరిగా దుర్వాసనను భరించాల్సిందే. హాస్టల్ ఆవరణలో ఏపుగా పెరుగుతున్న మొక్కలు, చెట్లు కూడా మురు గు నీటి ప్రభావంతో ఎండిపోయే అవకాశం ఉన్నది. సంబంధిత అధికారులు వెం టనే స్పందించి హాస్టల్ చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయించి బయట నుంచి మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. దోమలు, ఈగల నుంచి తమ ఆరో గ్యాన్ని కాపాడాలని వేడుకున్నారు.

కోహీర్ ఎస్సీ బాలుర హాస్టల్ ఆవరణలో చెత్త, మురుగు

కవయిత్రి మొల్లమాంబకు నివాళి

గుమ్మడిదల, మార్చి 13 : తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండ లంలోని కానుకుంటలో శాలివాహన సం ఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవయిత్రి రాసిన రచ నలు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నా యని శాలివాహన సంఘం సభ్యుడు కుమ్మరి వెంకటేశ్ అన్నారు. శాలివాహన సంఘం అ ధ్యక్షుడు మహేశ్, సంఘం సభ్యులు పాల్గొ న్నారు.

కానుకుంటలో కవయిత్రీ మొల్లమాంబ జయంతి నిర్వహిస్తున్న శాలివాహన సంఘం సభ్యులు

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

జహీరాబాద్, మార్చి 13 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు ఆరో పించారు. గురువారం జహీరాబాద్ పట్టణం లోని శ్రామిక్ భవన్‌లో ఏర్పాటు చేసిన సీఐ టీయూ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజురోజుకూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సీఐటీయూ జి ల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, నాయ కులు నర్సయ్య, గౌరవమ్మ, ఆనంద్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు

సివిల్ సర్వీసెస్ ద్వారా సామాజిక సేవ సాధ్యం

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 13 : సామాజిక సేవ చేయాలనుకునే వారికి సివిల్ సర్వీసెస్ ద్వారానే సాధ్యమవు తుందని 21 సెంచరీ ఐఏఎస్ అకా డమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్ అన్నారు. సామాజిక శాస్త్రాల సహకారంతో గురు వారం స్థానిక తారా ప్రభుత్వ కళాశా లలో 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ' హవ్ టూ క్రాష్ ఐఏఎస్' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆయన ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనం తరం విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ ను అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్

ఇద్దరు విద్యార్థులు.. ఒక టీచర్

తండా పాఠశాలల్లో దుస్థితి

నాగల్‌గిద్ద, మార్చి 13 : సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం కిషన్ నాయక్ తండా పరిధిలోని రాంచందర్ నాయక్ తండా, ప్రాథమిక పాఠశాలలో గురువారం ఇద్దరు విద్యార్థుల మాత్రమే పాఠశాలకు హాజర య్యారు. వీరికి అమర్‌సింగ్ ఉపాధ్యాయు డు పాఠాలు బోధించారు. ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్య తగ్గు ముఖం పట్ట డం, ఉపాధ్యాయులు పని లేకుండా ఖాళీగా కూర్చొని జీతాలు తీసుకోవడంపై పలువురు నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగేలా కృషి చేయాలని విద్యా ర్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు.

రాంచందర్ నాయక్ తండాలో ఇద్దరు విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులు

డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలి



రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న రైసుమిల్లుల హమాలీ సంఘం సభ్యులు

గుమ్మడిదల, మార్చి 13 : ప్యారానగర్ డంపింగ్‌యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ) వ్యర్థాల వల్ల గాలి, నీరు, నేల కలుషితమై గ్రామా ల్లోని రైతులు పంటలు పండించక ఉపాధి కోల్పోతారని జేఏసీ నాయకులు తెలిపారు. తద్వారా ఎవుసం లేకపోవడం వల్ల ఇక్కడి రైసుమిల్లులు, హమాలీలకు కూడా ఉపాధి లేక బతుకుదెరువు కోసం పొరుగు ప్రాంతా లకు వలసలు పోవలసి వస్తదని హమాలీ సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. 37వ రోజు రిలే నిరాహారదీక్షలో హమాలీ సంఘం సభ్యులు దీక్ష చేపట్టారు. నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో చేస్తున్న రిలే నిరాహారదీ క్షలకు రైతు జేఏసీ నాయకులు చిమ్ముల గోవ ర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, కొత్త పల్లి ప్రభాకర్‌రెడ్డి, సురభి నాగేందర్‌గౌడ్, మూడుచింతల నరేందర్‌రెడ్డి సం ఘీభావం తెలిపారు. వెంటనే ప్యారానగర్ డంపింగ్ యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)ను రద్దు చేసి ఇక్కడి గ్రామాల ప్రజలను రక్షించాలని వేడుకున్నా రు. జేఏసీ నాయకులు మండల బలరాంరె డ్డి, మందభాస్కర్‌రెడ్డి, తులసిదా సు,లక్ష్మీనా రాయణ, ఇంద్రసేనారెడ్డి, అశోక్, బాల్‌రెడ్డి, పోచుగారి మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాద గిరి, ఆంజనేయులు, రామకృష్ణ, సురేశ్, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

అనుమతులు రద్దు చేయాలి

గుమ్మడిదల, మార్చి 13 : ప్యారానగర్ డంపింగ్‌యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)కు పీసీబీ అధికారులు ఇచ్చిన అనుమతులును ఉపసం హరించుకోవాలని నల్లవల్లి గ్రామానికి చెంది న జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని పీసీబీ అధికారులు సమర్పించారు. గురువారం గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్ స మీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)కు పీసీబీ అధికారులు తమ అనుమతులును రద్దు చేసుకోవాలని రామ చంద్రపురం జోనల్ కార్యాలయం, సనత్‌న గర్‌లోని తెలంగాణ కాలుష్య నియంత్ర మండలిలో పీసీబీ అధికారులకు వినతిపత్రా న్ని అందజేశారు. రైతు జేఏసీ నాయకులు మన్నేరామకృష్ణ, కుమ్మరి ఆంజనేయు లు, రాగుల నవీన్‌కుమార్, మన్నే అర్జున్, కొరివి సురేశ్, కొరివి రమేశ్ తదితరులు ఉన్నారు.

వినతి పత్రాన్ని అందజేస్తున్న నల్లవల్లి జేఏసీ నాయకులు

ఆర్థిక సాయం

గుమ్మడిదల, మార్చి 13 : పేదకుంటుం బాల్లో వేర్వేరుగా ఇద్దరు వ్యక్తులు అనారో గ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబా నికి బీఆర్ఎస్ నాయకుడు అండగా నిలిచి ఆ ర్థిక సాయమందించారు. మున్సిపాలిటీ కేం ద్రంలో తొలిచుక్క నాగరాజు, చిత్తారి మహేశ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి గురువారం ఆరెండు కుటుంబా లకు రూ.10 వేల చొప్పున రూ.20 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయన వెంట మొగులయ్య, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆంజ నేయులుయాదవ్, బాల్‌రాజు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



కుటుంబాలను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి

యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

జిన్నారం, మార్చి 13 : జిన్నారం మం డలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆందోళన వ్య క్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ కార్యాల యానికి సమీపంలోనే అక్రమంగా షెడ్డు నిర్మాణం చేపట్టడం స్థానికంగా చర్చనీయాం శంగా మారింది. ఈ అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు స్పందిస్తూ మున్సి పాలిటీగా ఏర్పడిన తర్వాత ఎక్కడ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. సర్వేనెంబర్ 59, 60లో లేఅవుట్ పేరిట జోరుగా నిర్మాణాలు సాగుతున్నాయని స్థానికులు తెలిపారు. మున్సిపల్ అధికారు లు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష

రామచంద్రపురం, మార్చి 13 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మార్చి 31 లోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు చేపట్టాలని ఆర్డీఎంఏ హైదరాబాద్ రీజియన్ శ్రీనివా సరావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు బిల్ కలెక్టర్లతో ఆస్తిపన్ను వసూళ్లపై అత్యావ సర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు 62.70 శాతం మాత్రమే పన్ను వసూలు జరిగింద న్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు ప్రక్రియ కేవలం 17 రోజులు మాత్రమే ఉందని వంద శాతం పన్ను వసూళ్లు చేపట్టేలా చర్యలు తీసు కోవాలని కమిషనర్ సంగారెడ్డిని ఆదేశిం చారు. సమీక్షా సమావేశంలో మున్సిపల్ ఆర్వో వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఎంఏ జే శీనివాసరావు

హోలీ శుభాకాంక్షలు

సంగారెడ్డి, మార్చి 13 : రంగులు చల్లుకుని ఆనందోత్సవాలతో మునిగిపోయే పండుగ హోలీ అని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. గురువారం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే చింతాప్రభాకర్

హోలీని ప్రశాంతంగా జరుపుకోవాలి

సంగారెడ్డి, మార్చి 13 : హోలీ పండుగను సంప్రాదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో ప్రశాంతంగా జరుపుకోవాలని, ముఖ్యంగా చర్మానికి, పర్యావరణానికి హాని చేయని రంగులను వాడాలని ఎస్పీ పారితోష్ పంకజ్ సూచించారు. గురువారం జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, ప్రజలందరి జీవితాల్లో రంగులు నింపాలని ఎస్పీ సూ చించారు.

ఎస్పీ పారితోష్ పంకజ్

బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

సంగారెడ్డి, మార్చి 13 : ఈ సారి బడ్జె ట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పీడీఎ స్‌యూ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ తెలిపారు. గురువారం పట్టణంలోని టీపీటీఎస్ జిల్లా కార్యాలయంలో ప్రగతిశీల ప్ర జాస్వామ్య విద్యా ర్థి సంఘం డివిజన్ కార్యవర్గ సమా వేశాలను నిర్వహించారు. నాయకులు అని ల్, సిద్ధు, దినేశ్, శ్రీ కాంత్, సాయి, సురేశ్, బన్నీ, హర్షి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట

జిన్నారం, మార్చి 13 : రైతుల సమస్య లను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్క రించేందుకు విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం జిన్నారం మండలంలోని జం గంపేట, దాదిగూడెం గ్రామాల్లో విద్యుత్ శాఖ ఏడీఈ దుర్గాప్రసాద్ పర్యటించి రైతు లతో మాట్లాడారు. వేసవికాలం రబీ సీజన్ సందర్భంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పని తీరు, లోపాలను రైతులని అడిగి తెలుసుకు న్నారు. రైతులు మోటర్లకు కెపాసిటర్లు అ మర్చుకోవాలని తద్వారా నాణ్యమైన వి ద్యుత్ అందుతుందని వివరించారు. జిన్నా రం ఏఈ వెంకటేశ్వర్లు, రైతులు గోవర్ధన్ రెడ్డి, కొరివి కుమార్, యాదగిరి, నరసిం హా, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

అజోల్లా కల్టివేషన్‌తో బహుళ ప్రయోజనాలు

జహీరాబాద్, మార్చి 13 : అజోల్లా కల్టి వేషన్ గడ్డిజాతి మేత పెంపకంతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని జహీరాబాద్ క్లస్టర్ డీఆర్డీఏ ఏపీడీ పూజ అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద న్యాల్‌కల్ మండలంలోని గంగ్వార్‌లో ఉపాధి హామీ లో భాగంగా అజోలా కల్టివేషన్ నాచు గడ్డి ని పెంపకాన్ని ఆమె పరిశీలించారు. జాబ్ కార్డు కలిగి ఉండి, ఐదుఎకరాల భూమి కలి గిన రైతుకు అజోల్లా కల్టివేషన్ చేసేందుకు అర్హులన్నారు. ఆమె వెంట ఎంపీడీవో రాజ శేఖర్, ఏపీవో రంగారావు, టెక్నికల్ అసి స్టెంట్ రాము, పంచాయతీ కార్యదర్శి వివే క్, ఫీల్డ్ అసిస్టెంట్ తుకారం తదితరులు ఉన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

కంది, మార్చి 13 : పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కంది మండల విద్యాధికారి జోగప్ప విద్యార్థులకు సూచిం చారు. కష్టం అనుకోకుండా ఇష్టంతో చదివి తేనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. గురువారం కంది లక్ష్మీనగర్ ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో నిర్వహించిన బోధనభ్యా సన సామగ్రి మేళా (టీఎల్‌ఎం)ను ఎంఈ వో ప్రారంభించారు. పాఠశాలకు చేయూత నందిస్తున్న దాతలు కాశీనాథ్, సురేశ్ నా యక్, ఎండీ తయ్యబ్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, హెచ్‌ఎం లీలావతి, ఉపాధ్యాయులు ఖరోద్దీన్, ప్రమీల, చం ద్రమోహన్, శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వనజ పాల్గొన్నారు.

వినియోదారులకు మెరుగైన సేవలు అందించాలి

రామచంద్రపురం, మార్చి 13 : విద్యుత్ వినియోదారులకు మెరుగైన సేవ లను అందించాలని సీఎండీ టీజీ ఎస్పీడీసీ ఎల్ అధికారి ముషారఫ్ అలీ అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీలోని కొల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 5 ఎంవీఏ స్థాయి నుంచి 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ముషారఫ్ అలీ ఘనంగా ప్రారంభించారు. ఇన్‌చార్జి డైరెక్టర్ నందకుమార్, సీఈ కామే శ్, ఎస్ఈ శ్రీనాథ్, డీఈ భాస్కర్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ముషారఫ్ అలీ